# అనుబంధము

## అధ్యయనము 1

# గ్రీకు సంస్కృతి వ్యాపించబడుట

## (4:4, 5)

సారవంతమైన భూమి మరియు వర్తక కేంద్రాల కొరకు ప్రాచీన గ్రీకుల యొక్క అవసరత వలన, మధ్యధరా మరియు నల్ల సముద్రాల తీరం చుట్టూ కాలనీలను స్థాపించితిరి. ఇది ప్రత్యేకముగా క్రీ.పూ. ఎనిమిదవ శాతాబ్దం నుండి ఆరవ శతాబ్దం వరకు జరిగింది. ఇథియోపియా యొక్క ప్రాచీన రాజధానియు (బైబిల్లో కూషు), ఐగుప్తు దక్షిణాన నైలు నదికి చెందిన ఆరవ సెలయేరువద్ద ఉన్న Meroeలో గ్రీకుల కళాకృతులు కనుగొనబడెను.

నాల్గవ శాతాబ్దంలో మహా Alexander విజయముతో రెండవ గొప్ప వలస ప్రయత్నం జరిగింది. విస్తృత Persian రాజ్యమును ఓడించుటకు తూర్పు వైపు ఆయన రావడం మాత్రమే కాదుగానీ అతడు దాని సుదూర సరిహద్దులను దాటి కూడా నడచాడు. భారతదేశము యొక్క పెద్దదండులతో కూడా ఏనుగులపై యోధులతో యుద్ధములో పాల్గొన్నాడు. మునుపటి శిక్షకుడును గొప్ప తత్వవేత్తయైన Aristotle సలహాను అతడు అనుసరించెను: Alexander విజయాలు ఎక్కడైతే జరిగాయో అక్కడ అతడు కాలనీలను స్థాపించెను.

ఈ కాలనీలలో, గ్రీకు పద్ధతి ప్రకారము నగరాలను స్థాపించగల, బోధించగల, సాంప్రదాయంగా గ్రీకు జీవన విధానమును అందించగల సామర్థ్యము కలిగియున్న గ్రీకు మాట్లాడు సిబ్బందిని అలెగ్జాండర్ అక్కడ స్థిరపరచాడు. దీనిలో క్రీడా సౌకర్యాలు, మండలి గృహాలు, విద్యా వ్యవస్థ, సంస్కృతి, బాష, సాహిత్యం, మరియు చట్టాలు ఆచారాలు ఉన్నాయి. అలాంటి నూతన స్థాపనల యొక్క ఉద్దేశము కొరకు ఏర్పాటు చేయబడిన పనివారు అలాంటి కాలనీలో జీవన పద్ధతిని స్థాపించాలి. తదుపరి, కాలనీ యొక్క గోడల అవతలివైపుకు కూడా ఆ చుట్టుప్రక్క ప్రాంతములలోని ప్రజలలో గ్రేకీకరణను ప్రభావితం చేసే బాధ్యత వారిది. అలెగ్జాండర్ యొక్క విజయమునకు అర్థము విజయము మాత్రమే కాదు; బదులుగా, ఇది అధిక లక్ష్యమును సాధించుట. ఉద్దేశం ఏదనగా సాంస్కృతికంగా ఉన్నతమైన గ్రీకు జీవన విధానమును యొక్క ఆశీర్వాదములను ప్రపంచంతో పంచుకోవడం. మానవులందరూ సహోదరులుగా మారి ఈ మంచి జీవితములో పంచుకోవాలని ఆయన నమ్మకం. అయితే, ఈ దీవెనల ప్రాప్తి కేవలము గ్రీకు భాష మరియు గ్రీకు సంస్కృతిలో పండితుడుగా ఉన్నవాడే. అయితే, అలెగ్జాండర్ స్వయంగా

గ్రేకుడు కాడు; అతడు మాసిదోనియాకు చెందినవాడు, మాసిదోనియా రాజైన Philip II చేత పెంచబడెను. నైపుణ్యం దౌత్యవేత్త మరియు వ్యూహకర్తయైన, Philip క్రమముగా తన పరిపాలనను నేడు గ్రీసుగా పిలువబడుతున్న ఉత్తరము వైపుకు వ్యాప్తిచేసాడు. చివరకు, క్రీ.పూ 338లో, Chaeronea యుద్ధములో, ఏథెన్స్ను మరియు Thebes ను ఓడించి మరియు గ్రీసు అంతటికీ యజమానుడాయెను.

Philip తన కాలములో ఉన్నటువంటి తాజా మరియు అత్యంత ఆధునిక యుద్ధ కళలను నేర్చుకొని, గ్రీకు నగరములన్నిటి యొక్క సైనిక దళములకు శిక్షణ ఇచ్చి మరియు వారిని ఐక్యపరచి, Persian సామ్రాజ్యము తన కుమారుడు జయించుటకు రంగస్థలమును సిద్ధపరచెను. "Philip అనాగరికునిగా" పిలువబడినప్పటికీ తన కాలములో ఉన్నటువంటి సాహిత్యకారులందరినీ తన అంతఃపురమునకు పిలచి, ఆ దినములలో అత్యంత ప్రాముఖ్య పండితుడును మరియు తత్వవేత్తయైన, Aristotleను "మహా అలెగ్జాండర్"గా పిలువబడిన తన కుమారునికి శిక్షకునిగా నియమించెను.

గ్రీకుల జీవన విధానము, "గ్రేకీకరణ," దాని యొక్క సంస్కృతి, కళ, నిర్మాణం, సాహిత్యం, చట్టములు మరియు విద్యాసంస్థలు ప్రపంచంపై ప్రభావమును కలిగించెను. రాబోవు తరములకు కూడా గ్రీకు సాధారణ భాషగా మారెను.

రోమా తూర్పు దిశగా విస్తరించి మరియు గ్రీసు సైనికదళమును జయించిననూ, రోమా సంస్కృతికంగా గ్రీకుల చేత జయించబడింది అని చెప్పబడింది. ఇటలీ ద్వీపకల్పములో ఈ రెండు సంస్కృతులు ఒకదానితోఒకటి కలసాయి, ప్రత్యేకముగా రోమీయులను, గ్రీకులు వలసల విషయంలో అధిగమించిన దక్షిణ ప్రాంతంలో. రోమీయుల చుసిన వాటిలో చాలావరకు వారు మెచ్చుకొన్నారు మరియు అనుకరించారు. కాలమును మరియు భూకంపములలో కూడా నిలిచియున్న గొప్ప గొప్ప గోడలను మరియు తోరణాలను కట్టిన నైపుణ్యమును Etruscans నుండి రోమీయులు నేర్చుకున్నారని కొంతమంది నమ్మకం. అయితే వారు నేర్చుకొనిన కుమ్మరి నైపుణ్యత, విగ్రహాల ప్రతిష్టత మరియు దేవాలయము నిర్మాణములు గ్రీకుల యొద్ద నేర్చుకొన్నారు. సాహిత్యంలో మరియు కవితలలో వారి యొక్క ప్రారంభ ప్రయత్నములు, వారు గ్రీకుల యొద్ద నేర్చుకొనిన దానికి స్పష్టమైన అనుకరణలు.

రోమీయులు గ్రీసునకు తూర్పున ఉన్న ఇటలీ ద్వీపకల్పమును జయించుట పశ్చిమ మధ్యధరా ప్రాంతము యొక్క గ్రేకీకరణకు ఎంతగా తోడ్పడింది అంటే, గ్రీకులు స్వయంగా ఎన్నడు దీనిని చేసియుండకపోయేవారేమో. రోమా సైన్యాలు తమ తూర్పు గ్రీకు పొరుగువారిని జయించడంతో, బాగా విద్యావంతుడైన గ్రీకు ఖైదీని తన ఇంటివద్ద కుమారునికి శిక్షకునిగా ఉండుటకు తీసుకువెళ్లుట అనేది దళమునకు సాధారణం. గ్రీకు మనుష్యుడు తన ఇంటి బానిసగా ఉంటూ బాలుడు గ్రీకు నేర్చుకొనుటకు సహాయపడేవాడు.

చాలా యేండ్ల క్రితం, బ్రిటీషు వారి మ్యూజియమును దర్శించుచున్నప్పుడు, నా సహచరుడు మరియు నేను ఒక ప్రదర్శనలో కుండపెంకును చూసితిమి. ఈ విరిగిన కుండ పెంకులపై, కొన్ని గ్రీకు రచన స్పష్టంగా కనిపించింది. పదాలు కొన్ని రకాల జాబితాను కలిగి ఉంది. సన్నిహితంగా చూచినప్పుడు, అవి క్రియలు, నామవాచకములు

మరియు విశేషణములు మొదలగునవి మేము చూసాము. ఈ ప్రాముఖ్యమైన శిక్షణను నేర్చుకొనుటకు కొంతమంది రోమా యౌవ్వనస్తుల యొక్క పాఠశాల పని ఉదాహరణలు.

ఆ కాలములో గ్రీకు-రోమా ప్రపంచంలో నివసించిన యూదుడైన బాలుడు ఈ కష్టమైన విద్యా బాధ్యత నుండి తప్పించుకోలేరు, మరి ప్రత్యేకముగా అతడు చెదరిన యూదులలో ఒకడైతే. యూదులపైన గ్రీకు ప్రభావము అపొ. 11:20లో కనిపిస్తుంది, అక్కడ కుప్రీ మరియు కురేనీ మనుష్యులు అన్యుల (గ్రీకుల) యొద్దకు సువార్తను తీసుకువెళ్లారు. ఈ సువార్తికులు ఇంచుమించు అందరూ యూదులే, మరియు ఆలాగైతే, యూదులు ప్రపంచ భాష మరియు సంస్కృతి ద్వారా ఆకర్షించబడిరి. మధ్యధరా మరియు దాని దీవుల తీరప్రాంత నగరములలో ఉన్నటువంటి అనేకమైన యూదులు కూడా గ్రీకు ప్రభావంలో ఉన్నాయి. యూదయ కూడా గ్రీకు భాష మరియు సంస్కృతి వలన ప్రభావితం చేయబడెను. ఉదాహరణకు, యేసు నేరమును తెలియజేయుటకు ఆయన సిలువకు కొట్టబడియున్న పేరు హెబ్రీ, లాటిన్ మరియు గ్రీకు భాషలో వ్రాయబడెను (యోహాను 19:19, 20).

రోమా ప్రపంచమంతయు వ్యాపించబడిన గ్రీకు భాష, "కాలము సంపూర్ణమగుటకు" (4:4, 5) ప్రాముఖ్యమైనదిగా పనిచేసేను. పాలస్తీనా వెలుపట అపొస్తలులు మరియు సువార్తికులు సువార్తను ప్రకటించిన భాష ఇదే - క్రొత్త నిబంధన పుస్తకములు వ్రాసినప్పుడు ప్రేరణ కలిగిన రచయితలు కూడా దీనిని ఉపయోగించారు.

## అధ్యయనము 2

# క్రొత్త నిబంధనలో అపొస్తలుల యొక్క స్థితి మరియు పాత్ర

*పన్నెండుగురు మరియు పరిచర్యకు వారి పిలుపు.* ప్రత్యేకమైన పరిచర్యను కొనసాగించుటకు క్రీస్తు పన్నెండుమంది పురుషులను ఏర్పాటు చేసుకొనెనని సువార్తలు చెబుతాయి. మత్తయి 10:1 "యేసు తన పండ్రెండుమంది శిష్యులను పిలచి" అను మాటలతో ప్రారంభమాయెను. "శిష్యుడు"కు గ్రీకు పదము (μαθητής, *mathētēs*) అనగా "నేర్చుకొనువాడు," "విద్యార్థి," లేదా "శిక్షణ కొరకు చేరువాడు." యేసు బోధను విని మరియు ఆయన అద్భుతములను చూసిన పండ్రెండుమందికి - అపవిత్రాత్మలను వెళ్లగొట్టుటకు, ప్రతివిధమైన రోగమును ప్రతివిధమైన వ్యాధిని స్వస్థపరచుటకు వారికి అధికారమిచ్చెను."[1] వారికి "అపొస్తలులుగా" పేర్లను ఇచ్చి, పరిచర్య కొరకు యేసు "[వారిని] పంపెను" అని వాక్యము సూచిస్తుంది (మత్తయి 10:2-5). నామవాచకమైన "అపొస్తలుల" (ἀπόστολος, *apostolos*) అను పదము క్రియాపదమైన "పంపెను" (ἀποστέλλω, *apostellō*)కు సంబంధించినది; అనగా "పరిచర్య కొరకు పంపబడినవాడు" అని అర్థము. "దూత," "రాయబారి," లేదా "ప్రతినిధి" అని కూడా అనువదించబడుతుంది. ఈ మనుష్యులు క్రీస్తు దూతలుగా మరియు ఆయన పరిచర్యలో చూసినవాటిని అనుసరించువారిగా పంపబడెను.

ఈ పండ్రెండుమందిని యేసు ఎన్నుకొనుట అనేది ఊహించని రీతిలో జరుగలేదు లేదా ముందుగా ఏమియు ఆలోచించకుండా కూడా జరుగలేదు. వారిని ఎన్నుకొనక మునుపు మరియు వారికి "అపొస్తలులని" పేరు పెట్టకమునుపు "ఆయన దేవుని ప్రార్థించుటయందు రాత్రి గడిపెను" అని లూకా 6:12, 13 సూచిస్తుంది. తద్వారా "వారు తనతోకూడ ఉండునట్లును దయ్యములను వెళ్లగొట్టు అధికారముగలవారై సువార్త ప్రకటించుటకును వారిని పంపవలెనను" (మార్కు 3:14). యేసు యొక్క పరిచర్యకు, అధికారమునకు, మరియు మహిమకు సాక్ష్యులుగా ఉండబోతున్నారు గనుక వారు ఆయనతో ఉండుట వారికి చాలా ప్రాముఖ్యమైన విషయం (లూకా 24:46-49; యోహాను 1:14; 15:27; అపొ. 1:7, 8, 21-26; 5:32; 2 పేతురు 1:16; 1 యోహాను 1:1-3).

*పండ్రెండుగురి ప్రేరణ.* "పరిమితి ఆజ్ఞలోనే అద్భుతములు చేయు శక్తి అపొస్తలులకు

ఉన్నప్పటికీ, వారి అంతిమ పరిచర్య మరియు సందేశము యెడల వారి యొక్క అవగాహనా కూడా పరిమితమైనదే. పెంతెకొస్తు వరకు, "పరిశుద్ధాత్మతో నిండినవారైనప్పుడు" (అపొ. 2:4), వారు చేయవలసినదానిని వారు అర్థం చేసుకొనుట ప్రారంభించిరి. అపొస్తలుల కార్యములో లూకా ఉపయోగించిన భాషను సమీపముగా పరిశీలించినట్లైతే "తో బాప్తిస్మము," ""మీదికి వచ్చును," "మీదికి దిగును," "కుమ్మరించు" అను మాటలు పర్యాయపదములుగా ఉపయోగించబడెను (అపొ. 1:5, 8; 2:17; 10:45, 47; 11:15-17). సమరయలో జరగని ఈ సంఘటనను (పరిశుద్ధాత్మతో బాప్తిస్మము) గమనించాలి ఎందుకనగా విశ్వాసముంచినవారిపై ఆత్మ దిగిరాలేదు (అపొ. 8:16). ఆత్మ వరమును పొందుకొనుటకు పేతురు మరియు యోహాను అక్కడకు ప్రయాణము చేసి క్రొత్త క్రైస్తవులపై చేతులుంచాలి. అందువలన, అపొస్తలుల కార్యములు 2లో మరియు అపొస్తలుల కార్యములు 10లో (సువార్త అన్యుల కొరకు అని నిశ్చయపరచు సూచన) పరిశుద్ధాత్మ బాప్తిస్మము అనునది ప్రత్యేకమైన సంఘటన (అపొస్తలుల సందేశమును నిశ్చయపరచు సూచన). పేతురు ఈ రెండు సంఘటనలను అపొ. 11:15లో జతపరచెను: "పరిశుద్ధాత్మ మొదట మన మీదికి (అపొస్తలుల మీదికి) దిగిన ప్రకారము వారి (కోర్నేలి ఇంటివారి) మీదికిని దిగెను."

యేసు ఇంకను అపొస్తలులతో నుండగా, కేవలము అద్భుతములు చేయు అధికారమును అధిగమించిన ప్రత్యేక ఆత్మను ఇస్తానని వాగ్దానము చేసెను. ఇవి విశేషమైనవిగా ఉన్నప్పటికీ, తమ పిలుపు యొక్క అంతిమ ఉద్దేశమును మాత్రం అందించలేదు. ఆత్మ శక్తిని మాత్రమే యేసు వారికి ఇవ్వలేదు గాని, వారితో ఉండుటకు ఆత్మను సహితం వారికి అనుగ్రహించెను (యోహాను 14:16, 17, 26; 15:26). యోహాను 16:12, 13లో యేసు చెప్పిన మాటలు గ్రహించుటకు చాలా ప్రాముఖ్యమైనవి: "నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేక సంగతులు కలవు గాని యిప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును" (యోహాను 14:26; 15:26 చూడండి).

పెంతెకొస్తు దినమున, యేసు వాగ్దానము చేసినట్లుగా ఆత్మ శక్తితో వచ్చినప్పుడు (లూకా 24:49; అపొ. 1:8; 2:43), అపొస్తలుల యొక్క దైవిక చిత్తము యొక్క సంగ్రహణలో ఒక గుర్తించదగిన మార్పు జరిగినది. కేవలం అప్పుడే వారు "పరిశుద్ధాత్మతో నింపబడిరి" (అపొ. 2:4) ప్రేరణ చేత, అకస్మాత్తుగా, యేసు వ్యక్తిగతంగా ప్రారంభించి వారికి అప్పగించిన వర్తమానమును పూర్తిచేయుటకు శక్తిని పొందారు (హెబ్రీ. 2:3, 4). పరిశుద్ధాత్మతో నింపబడక ముందు వారు గ్రహించలేకపోయినది, పోషించుటకు ఆ వర్తమానమును సంపూర్ణము చేయుటకు అది వదలివేయబడినది. రక్షణ సువార్త వారి జీవితకాలములో పూర్తిచేయబడాలి. అందువలన, యూదా తన పాఠకులను "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచున్నాను" అని బోధించాడు (యూదా 3).

అపొస్తలులు సంఘము యొక్క స్థాపన కొరకు పునాది. పెంతుకొస్తు వద్ద మూడువేల మంది బాప్తిస్మము పొందిన తరువాత, "వారు అపొస్తలుల బోధయందును ఎడతెగక యుండిరి" (అపొ. 2:42). పౌలు "దేవుని యింటివారు" - అనగా, సంఘము

- "క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలును ప్రవక్తలును వేసిన పునాదిమీద కట్టబడియున్నారు" అని వివరించాడు (ఎఫెసీ. 2:19, 20). ప్రకటనలో, యోహానుకు పరలోక పట్టణము యొక్క గోడ చూపబడినది, అది "పండ్రెండు పునాదులుగలది, ఆ పునాదులపైనగొర్రెపిల్లయొక్క పన్నిద్దరు అపొస్తలుల పండ్రెండు పేర్లు కనబడుచున్నవి" (ప్రకటన 21:14).

*పౌలు యొక్క ప్రత్యేక విషయము.* ఇతరుల వలె యేసు యొక్క భూలోక పరిచర్యను పౌలు కళ్లారా చూడక పోయినా, అతడు పునరుత్థాన మహిమపరిచబడిన క్రీస్తును చూచాడు. ఒక అపొస్తలునిగా పిలువబడుటకు అవసరమైనది, అతడు దమస్కు మార్గమున ప్రభువును చూచి ఆయన స్వరమును వినియున్నాడని వాస్తవమును సూచించాడు (1 కొరింథీ. 9:1; 15:3-8; అపొ. 1:21-26; 22:12-15 చూడుము).

అయినా, పౌలు అతడి సందర్భము ప్రత్యేకమైనదని తెలుసుకొన్నాడు - మరియు ప్రశ్నించుచుటకు సిద్ధముగా నున్నాడు. నిజానికి, అతని అపొస్తలత్వము యొక్క గొప్పతనమునకు అనుమానములు పునరావృతముగా, మరిముఖ్యముగా అతని వ్యతిరేకుల ప్రోద్బలంతో పైకి వచ్చాయి. అతని పిలుపు యొక్క గొప్పతనము నిరూపించుటకు, అతడనుభవించిన తీవ్రమైన శ్రమను మరియు అతడు చేసిన మహాత్కార్యములను నివేదించాడు (2 కొరింథీ. 11:23-28; 12:11-13; 13:1-3). అలాంటి ఒక మోసము అంత శ్రమను అనుభవించి మరియు అలాంటి అద్భుతాలను చేయలేదు.

పౌలు యొక్క అపొస్తలత్వము చాలా అపూర్వమైనది దానిలో అది అన్యజనులపై కేంద్రీకరించబడినది (2:7-9; అపొ. 9:15, 16; 26:16-18; రోమా. 1:1-5; 11:13, 14). క్రీస్తు యొక్క రాయబారిగా అతడు పూర్తిగా శక్తిపొందెను అనే వాస్తవమును అతడు తనకుతాను ఎన్నడు అనుమానించలేదు (2 కొరింథీ. 5:18-20) మరియు "ఆత్మమూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపరచబడి నట్లు" దేవుని యొక్క నిత్య ఉద్దేశమైన దాచబడిన "మర్మము" యొక్క ఒక ప్రకటనదారుడు (ఎఫెసీ. 3:3, 5).

*ఇతర అపొస్తలులు.* క్రొత్త నిబంధనలో ప్రస్తావించబడిన అపొస్తలులు కాకుండ ఇతరులు ఉన్నారా? ఒకవేళ ఉంటె, ఈ పదము ఏ భావనలో వాడబడినది?

1. *Apostolos* అనే పదము కొన్నిసార్లు స్థానిక సమాజముల చేత బయటకు పంపబడిన వారికి అన్వయించబడినది. యెరూషలేము కొరకు పౌలుతో పాటుగా జతపరచబడిన వారిని అతడు "సంఘముల దూతలు"గా సూచించాడు (2 కొరింథీ. 8:23; అపొ. 20:4 చూడుము). ఎపఫ్రొదితు ఫిలిప్పీ సంఘము యొక్క "దూత"గా వారి విరాళమును రోమాలో నున్న పౌలుకు చేర్చుతు పనిచేశాడు (ఫిలిప్పీ. 2:25; 4:18). స్పష్టముగా, అపొస్తలుల కార్యములు 14:4, 14లో పౌలు బర్నబా అపొస్తలులుగా పిలువబడినప్పుడు ఈ విధముగా ఆ పదము వాడబడినది. బర్నబా యేసు నుండి సరాసరి పని అప్పగింపబడలేదు, అయినప్పటికీ అతడు పౌలు ఇరువురు అంతియొకయలో నున్న సంఘము చేత వారి మొదటి మిషనరీ ప్రయాణముపై పంపబడిరి (అపొ. 13:3; 14:26).

2. ప్రభువు యొక్క సహోదరుడైన, యాకోబు, ఒక "అపొస్తలుడా"? ఈ ప్రస్తావన గ్రీకు పదము εἰ μὴ (*ei mē*) అనువదింపబడుతు గలతీ. 1:19లో వలె "తప్ప" పై ఆధారపడుతుంది. అయితే, ఈ వ్యక్తీకరణ "గాని కేవలం" అనే దానితో తరచుగా అనువదింపబడుతుంది. యాకోబు నడిపించుచున్న సహోదరులలో ఒకనిగా కాదనలేకుండ సూచించబడ్డాడు, ఒకవేళ యెరూషలేము సంఘములో నడిపించు సహోదరుడు కాకపోతే; కాని క్రీస్తు పండ్రెండు మంది అపొస్తలులలో ఒకనిగా ఖచ్చితమైన రుజువు లేదు (1:19 పై వ్యాఖ్యాలు చూడుము).

3. అంద్రొనీకు మరియు యూనీయ "అపొస్తలులా"? రోమా 16:7లో, పౌలు వ్రాశాడు, "నాకు బంధువులును తోటి ఖైదీలునైన అంద్రొనీకుకును, యూనీయకును వందనములు; వీరు అపొస్తలులలో ప్రసిద్ధికెక్కినవారై, నాకంటె ముందుగా క్రీస్తునందున్నవారు." ఈ ప్రకరణ మరింత చర్చకు అంశము, ఎందుకనగా "యూనీయ" అనే పేరు స్త్రీలింగము కావచ్చు,[2] మరియు "అంద్రొనీకు యూనీయ" "అపొస్తలులు"గా అకారణముగా సూచిస్తుంది. అయితే, ఈ వ్యక్తులు యేసు చేత ఏర్పరచబడిన పండ్రెండు మంది మధ్యలో ఖచ్చితముగా లేరు. ఇంకా, యూదా స్థానములో "మత్తయి" భర్తీచేయబడిన తరువాత మరింత మంది "అపొస్తలులు" ఎన్నుకొనబడలేదు (అపొ. 1:21-26) పౌలు క్రీస్తు చేత ఎన్నుకొనబడినవాడు (అపొ. 9:15, 16). ఆ వాక్యము ఈ ఇద్దరు (CEV). మరియొక అవకాశం ఏమిటంటే వారు కేవలం సంఘము యొక్క "మిషనరీలు" లేక "దూతలు."

4. ఆసక్తికరంగా, క్రీస్తు కూడ ఒక "అపొస్తలుడు" గా సూచించబడ్డాడు. హెబ్రీయుల యొక్క రచయిత అతని పాఠకులకు బోధించాడు, "మనము ఒప్పుకొనిన దానికి అపొస్తలుడును ప్రధాన యాజకుడునైన యేసుమీద లక్ష్యముంచుడి" (హెబ్రీ. 3:1). అయినప్పటికీ, మనుష్యుల ఆత్మలను రక్షించుటకు ఒక పనిపై తండ్రి చేత యేసు "పంపబడెను." ప్రజలతో ఆయన పలికిన మాటలు ఆయనకు తండ్రిచేత ఇవ్వబడినవి (యోహాను 17:6-8, 18-23).

---

సూచనలు

[1]వారు చేసిన అద్భుతములు, భాగములో, వారి వర్తమానమును ప్రమాణీకర గురుతులుగా పనిచేశాయి (మార్కు. 16:17-20; యోహాను 3:1, 2; అపొ 2:22; 2 కొరింథీ. 12:11, 12; హెబ్రీ. 2:1-4 చూడుము). [2]See the entries Ἰουνία and Ἰουνιᾶς in Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3rd ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 480.

## అధ్యయనము 3

# Martin Luther యొక్క "కేవలము" విశ్వాసము ద్వారానే నీతిమంతులుగా తీర్చబడుట

రోమీయులకు పౌలు లేఖ యొక్క అంశము "విశ్వాసమూలమున నీతిమంతులుగా తీర్చబడుట." ఇది అతని స్వీయ మాటలలో రోమా. 3:28లో చెప్పబడినది: "కాగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండ విశ్వాసమువలననే మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుచున్నారు" (ఉద్ఘాటన జోడించబడినది). ఈ మతాధికార నియమమును కనుగొనుటలో, గొప్ప జర్మన్ సంస్కర్త మరియు అనువాదకుడు, Martin Luther, పవిత్రమైన వాక్యములోనికి "మాత్రమే" అనే పదమును అవధులు లేకుండ చేర్చాడు: "*alleinedurch den Glauben*" ("విశ్వాసం వలన మాత్రమే"). ఇది జతచేసినందుకు, అతని వ్యతిరేకుల చేత కరుణ లేకుండ దాడిచేయబడ్డాడు, మరియు తరువాత కొలవలేనంతగా ఒక సహస్రాబ్ది సగము వరకు విమర్శించబడ్డాడు.

అతని కరపత్రికలో, *Sendbrief von Dolmetschen,*[1] Luther "మాత్రమే" ("alleine") అనే పదమును వాక్యములో ఎందుకు చేర్చాడో వివరించాడు. పాత నిబంధన ప్రవక్తల యొక్క అతని అనువాదములో, the Apocrypha, మరియు క్రొత్త నిబంధన, రోమా 3:28 యొక్క సందర్భముపై అతని పరిమిత గమనికలు దానిని స్పష్టము చేశాయి, క్రియల మూలముగా నీతిగా తీర్చబడుటపై అప్పుడున్న రోమన్ కాథలిక్ ఉద్ఘాటన కారణంగా, అతడు "మాత్రమే" అను పదమును మానవుడు తన స్వంత ప్రయత్నాల ద్వారా నీతిని పొందుట అనే ఆలోచనను తొలగించుటకు వాడుచున్నాడు. అందువలన, మనము ఇక్కడ వ్యవహరించుచున్నది ఎక్కువగా Luther యొక్క ఒక అపార్థము. విశ్వాసము చేత నీతిగా తీర్చబడుట యొక్క నియమము రోమీయుల పత్రిక యొక్క కేంద్ర అంశముగా మాత్రమే కాకుండా లేఖనమంతటి మొత్తము యొక్క అంశముగా సూచించాడు; అది కేవలం ("మాత్రమే") ఏ మానవ అర్హతపై ఆధారపడకుండా దేవుని యొక్క మహోన్నతమైన కృప.

Luther నిజముగా వ్యతిరేకిస్తున్నది దాని నిజమైన భావనలో న్యాయవ్యవస్థ.

“మాత్రమే” అనే అతని చేర్పు యాకోబు యొక్క ప్రకటనను ప్రత్యక్షంగా విభేదించుటకు ఒక పొరపాటును ఉత్పత్తిచేయునట్లు ఖచ్చితముగా కనబడుతుంది: “మనుష్యుడు విశ్వాసమూలమున మాత్రముకాక క్రియల మూలమున నీతిమంతుడని యెంచబడును” (యాకోబు 2:24). అయితే, Luther రోమా. 3:28 యొక్క అతని అనువాదముతో అతడు ఖచ్చితముగా చెప్పాలని అనుకొనినది ఇది కాదు. ఒప్పుకొనునట్లుగా, ఈ రెండు వాక్యభాగాలు మధ్య నున్న స్పష్టమైన విభేదమును అతడు ఎన్నడు పరిష్కరించ లేకపోయాడు. ఇంకా, అతడు యాకోబును “ఒక గడ్డి యొక్క ఉపదేశము”గా సూచించుటకు కూడ ధైర్యం చేశాడు.[2]

కొన్ని ఆధునిక ఆంగ్ల అనువాదములు Luther పని యొక్క “మాత్రమే” అనే పదమును వదిలేశాయి. బహుశా అతనికి అతడే ఈ చేర్పు వలన వచ్చు సమస్యలను ముందుగ చూచి చేసియుండవచ్చు. Luther “papists” ఈ సంస్కరణ గూర్చి ఏమి ఆలోచించుచున్నారని ఏమాత్రము పట్టించుకోలేదు, అతడు అలాంటి ఒక “నిందను” అనేక శతాబ్దాల సమయము వరకు అనుకోకుండా తాను కారణమాయెనని చాలా ఆందోళన పడియుండవచ్చునని మనము నమ్ముతాము.

పౌలు, రోమీయులకు అతని పత్రికలో, యూదులు వారు నీతి (లేక సమర్థన) సంపాదించుటకు చేయు విశిష్ఠ “పనుల” భావనతో వ్యవహరించాడు. ఇది రోమా 10:3లో అతని ప్రకటన ద్వారా స్పష్టము: “ఏలయనగా వారు దేవుని[3] నీతినెరుగక తమ స్వనీతిని స్థాపింప బూనుకొనుచు దేవుని నీతికి లోబడలేదు.” అయినపటికీ, ఈ సందర్భములో, దేవుని నీతి అనగా విశ్వాసము మీద ఆధారపడిన నీతి (రోమా. 10:6; ఫిలిప్పీ. 3:7-9 చూడుము).

అయితే, రోమాలో పౌలు యొక్క వేదాంతము, పౌలు యొక్క ఆరంభ రచనలు మరియు ఏదైనా గాని ఒక మంచిభావన గల వేదాంత గ్రంథము అని మనము భావించు, గలతీయుల కన్నా చాలా అభివృద్ధిచెందిన మంచిభావన. తరువాత పని యూదామతస్థుల ద్వారా తీసుకొనిరాబడిన క్లిష్ట పరిస్థితి చేత ప్రేరేపించబడినది. అది నూతన క్రైస్తవులను సత్యము నుండి మళ్లించుచున్న, సువార్త యొక్క ఈ అబద్ధికులకు వ్యతిరేకముగా ఒక పచ్చి భావోద్రేక వ్యక్తీకరణ. ఈ రెండు పత్రికల మధ్య అనేక సమానతలు సమాంతరాలు ఉన్నప్పటికీ, వాటి *Sitz im Leben* (జీవిత పరిస్థితి) చాల వ్యత్యాసము. గలతీయులలో “న్యాయవ్యవస్థ” పై దృష్టియుంచు అనేక వ్యాఖ్యాతలు ఉన్నప్పటికీ, దీనిని మనము ప్రాథమికముగా పొరపాటని మరియు వారి వాదనలు తరచుగా స్వీయ విరుద్ధమని సూచిస్తాము.

---

సూచనలు

[1]Martin Luther, *Sendbrief von Dolmetschen* (Nuremberg: Wenzeslaus Link, 1530). In English, this title means “Pamphlet on Translation.” [2]E. Theodore Bachmann and Helmut T. Lehmann, eds., *Luther's Works*, vol. 35, *Word and Sacrament I*

(Philadelphia: Fortress Press, 1960), 362, 395–97. [3]"దాని నెరుగని" అనేది "ప్రక్కనపెట్టు" అని కూడ అనువదించవచ్చు.

## అధ్యయనము 4

# ఆత్మ వరములు మరియు భాషల యొక్క వరము

ఆత్మ యొక్క శక్తి లేఖనములలో అనేక విధములలో ప్రదర్శింపబడుతుంది. అది "ఒక మనుష్యుని పైకి" ప్రవచించుటకు, స్వస్థపరచుటకు, అద్భుతకార్యములు చేయుటకు, అలాగే మృతులను లేపుటకు మాటలాడబడినది. అయితే, యేసు పునరుత్థానము తరువాత పెంతుకొస్తు ముందు ఎన్నడు మానవునిపై ఆత్మ, యోవేలు 2:28-32 యొక్క ప్రవచనమును పరిపూర్ణము చేస్తు "కుమ్మరింపబడలేదు" (అపొ. 2:17-21; 10:44, 45 చూడుము).[1]

ఒక భావనలో, యేసు యొక్క భూలోక పరిచర్య సమయములో ఆత్మ ఇంకను ఇవ్వబడలేదు. పర్ణశాలల పండుగలో యేసు యెరూషలేములో ఉన్నప్పుడు, ఆయన ప్రజలను "జీవజల నదులు" పొందుటకు ఆయన యొద్దకు రమ్మని అవి వారి "కడుపులో నుండి" పారునని సవాలు చేశాడు. యోహాను వివరించాడు, "తనయందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మనుగూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమపరచబడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింపబడియుండ లేదు" (యోహాను 7:38, 39). అది ఒకవేళ ఆత్మ క్రియాశీలకముగా లేనట్లు కాదు; ఆత్మ నిజానికి యేసు మరియు ఆయన శిష్యుల జీవితాలలో పనిచేయుచున్నది. ఆయన వారికి దయ్యములను వెళ్లగొట్టుటకు అనేక అద్భుతములను చేయుటకు శక్తి నిచ్చాడు (లూకా 9:1; 10:9, 17-20; అపొ. 10:38). అయితే, యేసు యొక్క విశ్వాసిలోనున్న జలము ఆయన తన తండ్రి యొద్దకు తిరిగి చేరుకొని ఆయన "మహిమపరచబడు" వరకు ప్రవహించుట ఆరంభించవు (యోహాను 17:1-5; ఎఫెసీ. 4:8-10 చూడుము).

యేసు ఆరోహణమైన తరువాత, ఆయన తన వాగ్దానమును పరిపూర్ణము చేశాడు (లూకా 24:44-49; అపొ. 1:4, 5; 2:14-18, 21, 38-39). వారు ప్రచురించిన సువార్తను "నిర్ధారించుటకు" (βεβαιόω, *bebaioō*) లేక "ప్రమాణీకరించుటకు" మొదటి క్రైస్తవులకు అనేకమైన వివిధ ఆత్మ వరములు ఇవ్వబడినవి. "దేవుడు తన చిత్తానుసారముగా సూచకక్రియలచేతను, మహత్కార్యములచేతను, నానావిధములైన అద్భుతములచేతను, వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుటచేతను, వారితో కూడా సాక్ష్యమిచ్చుచుండెను" (హెబ్రీ. 2:3, 4; మార్కు 16:15-20 చూడుము).

హెబ్రీయుల రచయిత వరముల యొక్క బహువచనమును సూచించాడు, ఆ కాలములో వ్రాయబడిన క్రొత్త నిబంధన ఖచ్చితముగా లేదు దేవుని నుండి ప్రత్యక్షముగా మాటల ద్వారా విడుదల చేయబడిన వర్తమానముల కొరకు ఒక తీరని అవసరత ఉన్నది.

పరిశుద్ధాత్మ వరములలో ఒకటి భాషలలో మాటలాడుట. పెంతుకొస్తు దినమున, అపొస్తలులపై ఆత్మ కుమ్మరింపబడినప్పుడు, వారు "అన్యభాషలతో మాటలాడసాగిరి" (అపొ. 2:4). ఈ "అన్యభాషలు" (ἑτέραις γλώσσαις, *heterais glōssais*) స్పష్టముగా "విదేశీ భాషలు" కన్నా ఎక్కువ కాదు. పరిపూర్ణముగా గుర్తించదగిన అంశము ఏమిటంటే ఈ నిరక్ష్యరాస్య గలతీయులు వివిధ భాషల నేపథ్యము యొక్క అన్ని ప్రదేశముల నుండి యెరూషలేమునకు వచ్చిన సమూహమునకు ఉద్దేశించినది. ప్రతి వ్యక్తి అతడు ఎక్కడ జన్మించాడో అతని స్వంత "భాష"లో వర్తమానము విన్నాడు (అపొ. 2:5-11).

కొందరు ఇక్కడ వాడిన అద్భుతం వినుట యొక్క అద్భుతమని పోటీపడ్డారు, కాని వాక్యము అపొస్తలులు "అన్యభాషల" కొరకు ప్రతిదిన గ్రీకు పదమైన *heterais glōssais*లో, మాటలాడుచున్నారని స్పష్టముగా చెప్పుచున్నది. గలతీయులు భాషా మేధావులు కాదు, అపొస్తలుల యొక్క అరామిక్ ఉచ్చారణ అది ఏమిటో అక్కడున్న వారిచే గుర్తించబడినది (అపొ. 2:7; మత్తయి 26:69-73 చూడుము). స్పష్టముగా, జనసమూహము యొక్క ఆశ్చర్యము, సాధారణముకన్నా ఏదో మర్మముగా ఉన్నదని ప్రేరేపించబడినది; ఈ భాషా దృగ్విషయం ఈ బాటసారులను నిలిపివేసిన మరియొక అద్భుత అంశం ఇది. "అన్యజనులు"గా వారు సహాయపడలేరు గాని ఈ స్థానిక పాలస్తీనా యూదులు చాలా శక్తివంతముగా జ్ఞానముతో విదేశీయుల యొక్క స్వంత భాషలలో మాటలాడుట వినుట వారికి మిక్కిలి ఆశ్చర్యము కలుగజేసినది.

ఆరంభ సంఘమునకు దేవుడు ఇచ్చిన వాటిలో భాషలలో మాటలాడుట అనేది కేవలం ఒక "పరిశుద్ధాత్మ వరము" (χάρισμα, *charisma*). ఒక విదేశీ భాషను నేర్చుకోవటానికి సహజముగా వేల గంటల సుదీర్ఘ అధ్యయనము అనేది తప్పనిసరి, దానిగూర్చి ఏదియు మర్మము లేదు. కొర్నేలీ ఇంటివద్ద ఇవ్వబడిన "భాషలు" (అపొ. 10:45, 46) యెరూషలేములో పెంతుకొస్తు దినమున యూదులకు ఇవ్వబడిన వాటికి ఏ వ్యత్యాసము లేదు. నిజానికి, పేతురు దీనిని ఉద్ఘాటిస్తు అపొస్తలుల కార్యములు 11:15-18 మరియు 15:7-11లో ఒక గమనిక చేసాడు. ఇంకా, 1 కొరింథీ. 12-14 యొక్క "భాషలు" (γλῶσσα, *glōssa*) అద్భుతంగా ఇవ్వబడిన జాతి భాషలే తప్ప మరేమీ కాదు. ఇదే విధమైన వాడుక ప్రకటన గ్రంథములో తరచుగా కనబడుతుంది (ప్రకటన 5:9; 7:9; 10:11; 11:9; 13:7; 14:6; 17:15). అనేక భాషల, పురాతన మరియు ఆధునికమైన, విద్యార్థిగా అలాంటి ఒక బహుమానము ఎంత అద్భుతమైన సమయ సద్వినియోగమని మాత్రమే ఊహించగలుగుతాను!

సూచనలు

[1]పెంతుకొస్తు దినమున జరిగిన సంఘటన మరల కొర్నేలీ ఇంటివద్ద జరిగినది ఒకటే, మరియు యెరూషలేములో నున్న యూదు క్రైస్తవులు ఈ వాస్తవమును గుర్తించారు (అపొ. 11:15-18; 15:7-11). పెంతుకొస్తు దాని సంఘటనలు సువార్త యుగము యొక్క ఆరంభమునకు మరియు నివాసము చేయు పరిశుద్ధాత్మకు సంకేతమునిచ్చాయి.